**సమీర్ షా**

ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ బీబీసీకి కొత్త చైర్మన్‌గా భారత మూలాలున్న సమీర్ షా డిసెంబర్ 5న ఎంపికయ్యారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇదివరకు ఈ పదవిలో రిచర్డ్ షార్ప్ ఉన్నారు. సమీర్ 40 ఏండ్లుగా టీవీ ఇండస్ట్రీలో పని చేస్తున్నారు. బీబీసీలో కరెంట్ అఫైర్స్ హెడ్‌తో పాటు పలు బాధ్యతలు నిర్వర్తించారు.

# వ్యవసాయ ఆదాయంపై పన్నును సిఫారసు చేసిన కమిటీ?



**1. కింది వాటిని జతపర్చండి.**

| సంస్థ | సంవత్సరం |
|---|---|
| ఎ. NAFED | 1. 1937 |
| బి. TRIFED | 2. 1958 |
| సి. AGMARK | 3. 1965 |
| డి. FCI | 4. 1987 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-4, సి-3, డి-1
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-2, బి-4, సి-1, డి-3

**2. కింది వాటిని జతపర్చండి.**

ఎ. సిల్వర్ విప్లవం 1. గుడ్ల ఉత్పత్తి
బి. రౌండ్ విప్లవం 2. బంగాళదుంప ఉత్పత్తి
సి. శ్వేత విప్లవం 3. పాల ఉత్పత్తి
డి. నీలి విప్లవం 4. చేపల ఉత్పత్తి

1) ఎ-1, బి-2, సి-4, డి-3
2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-1, బి-4, సి-3, డి-2

**3. కింది వాటిని జతపర్చండి.**

| సంస్థ | కమిటీ |
|---|---|
| ఎ. లీడ్ బ్యాంక్ పథకం | 1. నరసింహం |
| బి. NABARD | 2. నారీమన్ |
| సి. వ్యవసాయ వ్యయ ధర కమిషన్ | 3. శివరామన్ |
| డి. RRB | 4. ఎల్‌కే ఝా |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-2, సి-4, డి-1
3) ఎ-2, బి-4, సి-1, డి-3
4) ఎ-2, బి-3, సి-4, డి-1

**4. కింది వాటిలో సరైనవి ఏవి?**

ఎ. రైతుల ఆత్మహత్యల నివారణ చర్యలను సూచించడం కోసం 2004లో రామచెన్నారెడ్డి కమిటీని ఏర్పాటు చేశారు
బి. కిసాన్ క్రెడిట్ కార్డును 1998లో ప్రారంభించారు
సి. 2015లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని ప్రారంభించారు

1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**5. ప్రపంచ ఆకలి సూచీ- 2022 నివేదిక ప్రకారం భారత స్థానం?**

1) 104 2) 105 3) 106 4) 107

**6. సహకార పరపతి సంస్థల విధానం ఏ విధంగా ఉంటుంది?**

1) రెండంచెల వ్యవస్థ
2) మూడంచెల వ్యవస్థ
3) నాలుగంచెల వ్యవస్థ
4) ఐదంచెల వ్యవస్థ

**7. కింది వాటిని జతపర్చండి.**

ఎ. ఎపికల్చర్ 1. తేనెటీగల పెంపకం
బి. ఆక్వాకల్చర్ 2. రొయ్యల పెంపకం
సి. విటికల్చర్ 3. ద్రాక్ష తోటల పెంపకం
డి. సెరికల్చర్ 4. పట్టు పురుగుల పెంపకం

1) ఎ-1, బి-2, సి-4, డి-3
2) ఎ-1, బి-4, సి-2, డి-3
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-1, బి-3, సి-2, డి-4

**8. నూతన వ్యవసాయ చట్టాలు-2020లో సరైన అంశాలను గుర్తించండి.**

ఎ. ఈ బిల్లుకు అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 2020, సెప్టెంబర్ 27న ఆమోదం తెలిపారు
బి. ఈ చట్టానికి వ్యతిరేకంగా ఫుడ్ ప్రాసెసింగ్ మినిస్టర్ హర్ సిమ్రత్ కౌర్ బాదల్ రాజీనామా చేశారు
సి. వ్యవసాయ రంగం అనేది ఉమ్మడి జాబితాలోని అంశం

1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, సి

**9. కింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి.**

ఎ. పరంపరాగత్ కృషి వికాస్ యోజన పథకం సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుంది
బి. ప్రపంచంలోనే మొదటి సేంద్రియ రాష్ట్రంగా సిక్కింను గుర్తించారు. త్రిపుర, ఉత్తరాఖండ్‌తో సహా ఇతర రాష్ట్రాల్లో కూడా సేంద్రియ విధానాన్ని అవలంబిస్తారు
సి. పరంపరాగత్ కృషి వికాస్ యోజన పథకం ఉప పథకం అయిన భారతీయ ప్రాకృతిక్ కృషి పద్ధతి కింద 8 రాష్ట్రాల్లో సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నారు

1) అన్నీ సరైనవే 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, సి

**10. పీఎం కిసాన్ పథకంలో సరైన అంశాలను గుర్తించండి.**

ఎ. ఈ పథకాన్ని 2020లో ప్రవేశ పెట్టారు
బి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ.6000 ఆర్థిక ప్రయోజనం బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేస్తారు
సి. 2022-23లో దాదాపు ఈ పథకం ద్వారా 11.3 కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలిగింది

1) అన్నీ సరైనవే 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, సి

**11. కింది పంటలను దేశంలో జనవరి నుంచి డిసెంబర్ వరకు వాటిని విత్తే క్రమంలో అమర్చండి.**

ఎ. రబీ బి. ఖరీఫ్ సి. జైద్

1) బి, సి, ఎ 2) బి, ఎ, సి
3) సి, బి, ఎ 4) సి, ఎ, బి

**12. కింది రాష్ట్రాలను 2021-22లో అత్యధికంగా వరి ఉత్పత్తి చేసిన రాష్ట్రం నుంచి అత్యల్ప వరి ఉత్పత్తి చేసిన రాష్ట్ర క్రమంలో అమర్చండి.**

ఎ. పంజాబ్ బి. పశ్చిమ బెంగాల్
సి. ఉత్తరప్రదేశ్

1) బి, సి, ఎ 2) బి, ఎ, సి
3) సి, బి, ఎ 4) సి, ఎ, బి

**13. దేశంలో హరిత విప్లవానికి ఆర్థిక, సాంకేతిక సహాయం అందించిన అంతర్జాతీయ సంస్థ ఏది?**

1) అంతర్జాతీయ ద్రవ్య నిధి
2) ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం
3) ఆహార, వ్యవసాయ సంస్థ
4) ప్రపంచ బ్యాంకు

**14. భూమి అభివృద్ధి బ్యాంకు కింది దేనిలో భాగం?**

1) వాణిజ్య బ్యాంకులు
2) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
3) సహకార పరపతి విధానం
4) భారత ఆహార సంస్థ

**15. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**

ఎ. వ్యవసాయ కమతాల సేకరణ 1970-71 నుంచి జరుగుతుంది
బి. 2015-16 సంవత్సరంలో వ్యవసాయ కమతాల గణన ప్రకారం దేశంలో సగటు కమతాల పరిమాణం 1.08 హెక్టార్లు
సి. 2015-16లో వ్యవసాయ కమతాల గణన ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో సగటు కమతాల పరిమాణం ఒక హెక్టార్

1) ఎ, బి, సి 2) ఎ, బి
3) బి, సి 4) ఎ, సి

**16. కింది వాటిని జతపర్చండి.**

ఎ. హరిత విప్లవం 1. వర్గీస్ కురియన్
బి. రెండో హరిత విప్లవం 2. ఎంఎస్ స్వామినాథన్
సి. శ్వేత విప్లవం 3. నరేంద్ర మోదీ
డి. త్రివర్ణ విప్లవం 4. మన్మోహన్ సింగ్

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-4, సి-3, డి-1
3) ఎ-2, బి-3, సి-1, డి-4
4) ఎ-2, బి-4, సి-1, డి-3

**17. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంగా దేశ జీడీపీలో ఏ రంగం అత్యధిక వాటాను కలిగి ఉంది?**

1) వ్యవసాయం 2) ఉత్పత్తి రంగం
3) సేవలు 4) మైనింగ్ వెలికితీత

**18. కాలం (సమయం) ఆధారంగా భారత రైతుల వ్యవసాయ రుణ అవసరాలను ఎలా వర్గీకరించారు?**

ఎ. 15 నెలల నుంచి 5 సంవత్సరాల వరకు మధ్యకాలిక రుణాలు
బి. 15 నెలల వరకు స్వల్పకాలిక రుణాలు
సి. 5 సంవత్సరాలకు పై బడినవి దీర్ఘకాలిక రుణాలు

1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, సి 4) బి, సి

**19. e-NAM (జాతీయ వ్యవసాయ మార్కెట్) అనేది పాన్ ఇండియా ట్రేడింగ్ పోర్టల్ ....**

ఎ. రైతులు తమ ఉత్పత్తులకు మంచి లాభదాయకమైన ధరలను పొందేందుకు వీలు కల్పిస్తుంది
బి. వ్యవసాయ వస్తువుల ఆన్‌లైన్ ట్రేడింగ్‌లను సులభతరం చేస్తుంది
సి. వ్యవసాయోత్పత్తుల కోసం 'ఒకే దేశం ఒకే మార్కెట్' భావనను అభివృద్ధి చేస్తుంది

1) ఎ, బి, సి 2) ఎ, సి
3) బి, సి 4) ఎ, బి

**20. 2021-22 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ ఎగుమతుల విలువ ఎన్ని డాలర్లు?**

1) 48.2 బిలియన్లు
2) 50.2 బిలియన్లు
3) 70.2 బిలియన్లు
4) 30 బిలియన్లు

**21. కిసాన్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌లో సరైనవి గుర్తించండి?**

ఎ. ఇది స్వల్పకాలిక రుణాలను తక్కువ వడ్డీకి రైతులకు అందిస్తుంది
బి. దీని టోల్ ఫ్రీ నంబర్ 1800-180-1551
సి. 2018-19 నుంచి మత్స్య, పశుసంవర్ధక రైతులకు కూడా రుణాలను అందిస్తుంది

1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, బి, సి

**22. మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్ (ఎంఐడీహెచ్)ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?**

1) 2014-15 2) 2015-16
3) 2016-17 4) 2019-20

**23. ఐక్యరాజ్య సమితి ఏ ఏడాదిని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించింది?**

1) 2021 2) 2022
3) 2023 4) 2024

**24. 2022-23 ఆర్థిక సర్వే ప్రకారం కింది వాటిని జతపర్చండి.**

ఎ. గుడ్ల ఉత్పత్తి 1. ప్రపంచంలో భారత్ 3వ స్థానం
బి. పాల ఉత్పత్తి 2. ప్రపంచంలో భారత్ 1వ స్థానం
సి. మాంసం ఉత్పత్తి 3. ప్రపంచంలో భారత్ 8వ స్థానం

1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-2, బి-1, సి-3
3) ఎ-1, బి-3, సి-2
4) ఎ-2, బి-3, సి-1

**25. కింది వాటిని జతపర్చండి.**

| పథకం | సంవత్సరం |
|---|---|
| ఎ. సమగ్ర పంట బీమా పథకం | 1. 2007 |
| బి. జాతీయ వ్యవసాయ బీమా పథకం | 2. 1999-2000 |
| సి. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన | 3. 1985 |
| డి. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం | 4. 2016 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-2, సి-4, డి-1
3) ఎ-3, బి-1, సి-4, డి-2
4) ఎ-3, బి-2, సి-1, డి-4

**26. వ్యవసాయ రంగంలో అనుబంధం కానిదేది?**

ఎ. చేపలు బి. పశు సంపద
సి. గనుల తవ్వకాలు డి. అటవీ సంపద

1) ఎ, బి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, సి

**27. AGMARK అనేది దేనికి ప్రమాణంగా ఇస్తారు?**

1) నాణ్యత 2) పరిమాణం
3) ప్యాకేజింగ్ 4) ఏదీకాదు

**28. పంట రుణాలు సాధారణంగా ఏ రూపంలో ఉంటాయి?**

1) మధ్యకాలిక రుణాలు
2) దీర్ఘకాలిక రుణాలు
3) స్వల్పకాలిక రుణాలు
4) వంద శాతం సబ్సిడీ రుణాలు

**29. వ్యవసాయ ఆదాయంపై పన్నును సిఫారసు చేసిన కమిటీ?**

1) కేఎన్ రాజ్ 2) కేల్కర్
3) గోర్వాలా 4) సరయూ

**30. Operation Greens పథకంలో భాగంగా 'TOP' అంటే?**

ఎ. టమాట బి. ఉల్లిగడ్డ
సి. ఆలుగడ్డ డి. వేరుశనగ

1) బి, సి 2) సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

**31. పదకొండో ప్రణాళిక అంతానికి వరి, గోధుమ, పప్పుధాన్యాల ఉత్పత్తుల్లో వరుసగా 10, 8, 2 మిలియన్ల టన్నుల పెరుగుదల సాధనకు ఉద్దేశించిన పథకం?**

1) ప్రధానమంత్రి కిసాన్ సించాయి యోజన
2) జాతీయ ఆహార భద్రత మిషన్
3) నేషనల్ మిషన్ ఫర్ సస్టెయినబుల్ అగ్రికల్చర్
4) భారత్ నిర్మాణ్ పథకం

**32. ప్రధానమంత్రి క్రిషి సించాయి యోజన పథకంలో సరైన అంశాలను గుర్తించండి.**

ఎ. ఈ పథకాన్ని 2014లో ప్రవేశ పెట్టారు
బి. ఈ పథకం కింద నాబార్డులో 'మైక్రో ఇరిగేషన్ ఫండ్' ఏర్పాటు కోసం భారత ప్రభుత్వం రూ.5000 కోట్ల కార్పస్‌ను ఆమోదించింది
సి. ఈ పథకంలో భాగమైన 'ప్రతి నీటి చుక్కకు ఎక్కువ పంట (పర్ డ్రాప్ మోర్ క్రాప్)'కు బదులుగా 'సూక్ష్మనీటి పారుదల నిధి'ని ప్రవేశ పెట్టారు

1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి, సి 4) బి

**33. కింది వాటిలో వర్షాధారితం కాని పంట ఏది?**

1) సజ్జలు 2) వరి
3) జొన్న 4) మొక్కజొన్న

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-3, | 3-4, | 4-1, |
| 5-4, | 6-2, | 7-3, | 8-3, |
| 9-1, | 10-2, | 11-2, | 12-1, |
| 13-3, | 14-3, | 15-1, | 16-4, |
| 17-1, | 18-2, | 19-1, | 20-2, |
| 21-4, | 22-1, | 23-3, | 24-1, |
| 25-2, | 26-1, | 27-1, | 28-3, |
| 29-1, | 30-3, | 31-2, | 32-4, |
| 33-2. | | | |

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్